**263వ అధ్యాయం**

# ٢٦٣ ـ بَابُ بيَانِ غِلَظِ تَحْرِيمِ شَهَادَةِ الزُّورِ

# అబద్ధపు సాక్ష్యం తీవ్రంగా నిషేధించబడింది

قَالَ اللهُ تَعالى: ﴿وَٱجْتَنِبُواْ قَوْلَ ٱلزُّورِ ﴿٣٠﴾﴾ [الحج: ٣٠]. وقالَ تَعالى: ﴿وَلَا تَقْفُ مَا لَيْسَ لَكَ بِهِۦ عِلْمٌ﴾ [الإسراء: ٣٦] وقَالَ تَعالى: ﴿مَّا يَلْفِظُ مِن قَوْلٍ إِلَّا لَدَيْهِ رَقِيبٌ عَتِيدٌ﴾ [ق: ١٨]. وقَالَ تَعَالى: ﴿إِنَّ رَبَّكَ لَبِٱلْمِرْصَادِ﴾ [الفجر: ١٤]. وقَالَ تَعالى: ﴿وَٱلَّذِينَ لَا يَشْهَدُونَ ٱلزُّورَ﴾ [الفرقان: ٧٢].

దివ్యఖుర్‌ఆన్‌లో అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు: "మీరు అబద్ధపు మాటలు పలక్కండి." *(అల్‌హజ్: 30)*

"మీకు తెలియని విషయం వెంట పడకండి." (బనీ ఇస్రాయీల్:36)

"మనిషి నోటి నుండి వెడలే ప్రతి మాటనూ వ్రాయటానికి అనుక్షణం ఒక పరిశీలకుడు సిద్ధంగా ఉంటాడు." *(ఖాఫ్: 18)*

"నీ ప్రభువు మాటేసి ఉన్నాడు." *(ఫజ్ర్:14)*

"(విశ్వాసులు) అబద్ధపు సాక్ష్యాలు ఇవ్వరు." *(ఫుర్‌ఖాన్:72)*

١٥٥٢ ـ وعنْ أبي بَكْرَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رسُولُ اللهِ ﷺ: «أَلَا أُنَبِّئُكُم بِأَكْبَرِ الكَبَائِرِ؟» قُلْنَا: بَلَى يَا رَسُولَ اللهِ! قَالَ: «الإِشْرَاكُ بِاللهِ، وعُقُوقُ الوَالِدَيْنِ». وكَانَ مُتَّكِئاً فَجَلَسَ فقال: «أَلَا وقَوْلُ الزُّورِ!» فما زَالَ يُكَرِّرُهَا حتى قلنا: لَيْتَهُ سَكَتَ. متفقٌ عليه.

1552. హజ్రత్ అబూ బక్రా (రజి) ప్రకారం దైవప్రవక్త (సల్లం) "ఘోరాతి ఘోరపాపాలేవో నేను మీకు తెల్పనా?" అని అడిగారు. అందుకు సహచరులు, "తప్పకుండా తెలుపండి దైవప్రవక్తా!" అని విన్నవించుకున్నారు. అప్పుడాయన "(ఘోరాతి ఘోరపాపాలు) అల్లాహ్‌కు సహవర్తుల్ని నిలబెట్టటం, తల్లిదండ్రులకు అవిధేయత చూపటం" అని చెప్పారు. ఆ తర్వాత ఆనుకొని కూర్చున్న వారల్లా సర్దుకొని కూర్చుంటూ "ఆఁ అబద్ధపు మాట,

అబద్ధపు సాక్ష్యం కూడా....'' అని అన్నారు. ఆ మాట ఆయన అదేపనిగా అనసాగారు. అప్పుడు మాకు ఇక ఈయనగారు ఈ మాట చాలిస్తే బాగుండుననిపించింది.

(బుఖారీ-ముస్లిం)

(సహీహ్ బుఖారీలోని షహాదాత్ ప్రకరణం - సహీహ్ ముస్లింలోని ఈమాన్ ప్రకరణం)

## ముఖ్యాంశాలు

అబద్ధపు సాక్ష్యం చెప్పటం ఎంత పెద్ద పాపమో ఈ హదీసు ద్వారా బోధపడుతోంది. కాని దురదృష్టవశాత్తు సోకాల్డ్ ముస్లింలు ఇతర ఘోరపాపాల్లాగా ఈ ఘోరపాపానికి కూడా పాల్పడటం సర్వసాధారణమయి పోయింది. దేవుడు మనల్ని రక్షించుగాక!